
DELUXE LOUNGE
A.P.S.R.T.C.
VIJAYAWADA



**ఎగ్జిబిషన్** జరిగే రోజుల్లో రిక్షాలకు మంచి గిరాకి ఉంటుంది. నరసన్నకు సాయంకాలము నాలుగు గంటల వరకు వ్యాపారము మందంగా ఉంటుంది. నాలుగు తరువాత చురుకుగా ఉంటుంది. ఎగ్జిబిషన్ మూసే లోపల నాలుగయిదుసార్లు సవారీలు తీసుకువస్తాడు. ఎగ్జిబిషన్ ఉన్నంతకాలము అధికంగా వచ్చిన రాబడి సుగుణమ్మకు నిశ్చితంగా ఇస్తాడు. సుగుణమ్మంటే అతడిద్వితీయం ఉస్మానియా హాస్పిటల్ గేటుముందర తండ్రి పోయాడని ఏడ్చి ఏడ్చి మూర్ఛపోయిన సుగుణమ్మ, పదుచుదనంలో ఉన్న అనాధ అని వినగానే తీసుకువచ్చి ఓ మారుమూలగుడిసెలో ఉంచాడు. ప్రతిరోజూ రాత్రి ఏడుగంటల నుంచితొమ్మిది గంటల వరకూ ఉండి ఓ కునుకు తీసివెళ్తాడు.

ఆరోజు సుగుణమ్మ ఎగ్జిబిషన్ చూస్తానంటే తీసుకువచ్చి ఆమెను లోపలికి పంపి తన రిక్షానుబైట రిక్షాస్టాండులో పెట్టుకుని కూర్చున్నాడు. రాత్రి ఎనిమిది గంటలయింది. జనం బైటికి వస్తున్నారు.

నరసన్న తన రిక్షాను రాచుకుంటూ వెళ్ళే వాళ్ళను చూస్తున్నాడు ఎవరయినా తెలుస్తారేమోనని. ఆ జనంలో అతడి దృష్టి ఒక జంట మీద పడ్డది. వాళ్ళు గబ గబా జనాన్ని తోసుకుంటూ ముందుకు పోతున్నారు. వాళ్ళ కంటె ముందుగా పరుగెత్తుతూ వెళ్ళి నరసన్న రోడ్డు మీద నిలబడ్డాడు. ఆ జంట ఆటో రిక్షా మాట్లాడుకుంటుండగా ఆ దీపాల వెలుగులో ఆ జంటలో యువతిని చూసి గతుక్కుమన్నాడు ఆమె ముఖం అతడికి బాగా గుర్తు. సందేహం లేదు—ఆయమ్మే ఈయమ్మ అంటోంది అతడి మనసు.

నరసన్నకు చీకటితో లేచి నల్లకుంటతాను రోడ్డుమీద కొంతదూరం నడిచి — ఖాళీస్థలంలో చెట్లమధ్యగా ఉన్న మురికినీళ్ళ గుంటదగ్గర కాలకృత్యాలు తీర్చుకోవటం అలవాటు. ఆ రోజు తిలక్‌నగరులో కిద్వాయి గార్డెన్సుకు ఒక సవారీ మాట్లాడుకున్నాడు. పొద్దున ఆరు గంటలకు వెళ్ళి సాయంకాలము ఆరు గంటలకు తిరిగిరావాలి రిక్షాకు పరదా వెయ్యాలి. ఇద్దరు భోజనసామగ్రితో ఎక్కుతారు. బాడుగ పాతిక రూపాయలు. పాతిక బేరం కుదిరిన తరువాత అతడి కళ్ళు మిలమిలమెరిశాయి—తనప్రాణం

లాంటి సుగుణమ్మకు ఆపాతికా ఇస్తే ఎంతో సంబరపడుతుందని.

అప్పటికి తెల తెలవారుతున్నది. రోడ్డు మీద జనం పలచగా ఉన్నారు. రిక్షా ఒకచెట్టు దగ్గర నిలిపి నరసన్న గుంటదగ్గరికివెళ్ళేసరికి నీటిపైన తేలుతున్న బట్ట కనిపించింది. చెట్టు మండ ఒకటి విరిచి బట్టను లాగాలని ప్రయత్నించాడు. అతడి గుండెలవిసి పోయినట్లనిపించింది. "ఓయమ్మో" అనుకుంటూ గుండె మీద చెయ్యివేసుకుని రోడ్డుఎక్కేసరికి వీధిన పోయే జనం పోగయ్యారు.

"ఓయమ్మో ! అదేందో చూడండి" కళ్ళు పెద్దవి చేసుకుని నరసన్న మురికిగుంటవైపు చేతులు చాపుతూ చూపిస్తున్నాడు.

జనం పరుగెత్తి అక్కడికి చేరుకున్నారు. పది అడుగులు వెడల్పుగల ఆ గుంటలోచాలా భాగం పిచ్చి మొక్కలు మొలిచాయి. మధ్యగా ఉన్న నీటిమడుగులో ఒకబట్ట బుడగలా తేలుతున్నది. దాని క్రింద కన్నుమూసిన ఒక పసిబిడ్డ.

"రామరామ ! పసిగుడ్డు. ఎవరికి చేతులు వచ్చాయో !" పెదవులు విరుస్తూ వెనక్కు తిరిగారు కొందరు.

"ఏ రాతి గుండె గల తల్లి కనిపారేసిందో" అన్నారు కొందరు.

"చెవులూ ముక్కులూ కప్పలు పీకేసినట్టున్నాయి" అన్నారు కొందరు.

"ఇవాళ పుట్టిన బిడ్డకాదు. బొడ్డుకోసిన బిడ్డ" అన్నారు మరికొందరు.

ఈ లోపల కొందరు వెళ్ళి పోలీసు స్టేషనులో రిపోర్టు చేశారు. పోలీసుహాజరయ్యారు. రాగానే బిడ్డను ఒడ్డున వేశారు.

ఆ చుట్టుప్రక్కల గుడిసెల వాళ్ళంతా అక్కడికే చేరుకున్నందువల్ల పోలీసు అందరినీ గుచ్చి గుచ్చి అడగటం మొదలుపెట్టాడు.

ఎవరికీ తెలియదు. తెలిసినా ఎవరూ చెప్పలేదు.

మధ్యాహ్నం పన్నెండు గంటల వరకూ జనం వచ్చి చూస్తున్నారు. ఒంటిగంటతరువాత మరొక పోలీసు వచ్చాడు. ఇద్దరూ చనిపోయిన బిడ్డను తీసుకువెళ్ళగానే ఆ స్థలం నిర్మానుష్యమయిపోయింది.

కాని రిక్షా నరసన్న మురికిగుంటకు పది గజాల దూరంలో ఉన్న చెట్టుక్రింద బీడీ కాలుస్తూ కూర్చున్నారు.

ఆ నాటి రిక్షాసవారీ కిద్యాయిగార్డెన్సుకు మాట్లాడుకున్నది పాతికరూపాయలన్న సంగతి తటాలున జ్ఞాపకం వచ్చింది. బస్సులో నాలుగు రూపాయల ఖర్చుతో వెళ్ళక రిక్షా ఎందుకు వాళ్ళకు ? ఈ సందేహం క్రిందటరోజు కలగలేదు. పాతికరూపాయల రాబడి పోయిందన్న విచారం ఏమాత్రం కలగలేదు. చాటుమాటు వ్యవహారం కనక అంతడబ్బు ఇస్తామన్నారు.

చనిపోయిన బిడ్డ-చెవులూ ముక్కూ-కప్పలు పీకేసిన బిడ్డ-కళ్ళల్లో మెదిలింది.

"ఛీ ఛీ ! పాడు పాతికరూపాయలు !" ముక్కు విరిచి పెదవులు వికృతంగా ముడిచాడు నరసన్న.

అతడు కాల్చిపారేసిన బీడీముక్క పోలీసులు గుంటపక్కన పారేసిన గుడ్డముక్కమీద పడ్డది. చీకిపోయిన ఆ బట్టమీద అతడి చూపులు నిలిచిపోయాయి.

ఆ గుడ్డముక్క అతడికి చాలా పరిచయమైనది. రెండురోజుల కొకసారి ఆ చీరకట్టుకుని తన రిక్షాలో స్కూలుకు వెళ్ళేది ఒకపాతికేళ్ళపడుచు. పసుపురంగుమీద ఎర్రటిబటానీ చుక్కలద్దిన చీరె అది. దానినెలా మరచిపోతాడు ? వద్దన్నా స్మృతిలో నిలిచిపోయింది.

సాయంకాలము ఐదుగంటల వేళ ఆకాశమంతా దట్టమయిన మబ్బులు ఆవరించుకున్న వేళ నరసన్న ఇరుకుసందుకుండా చాదర్ ఘాట్‌పూల్‌కు గబగబా తొక్కుతున్నాడురిక్షా. నల్లటి సిల్కు బురఖా తలమీదినుంచిపాదాల వరకు తొలగమని కొత్త ముసుగులకు కళ్ళ దగ్గర దోమతెరవంటి గుడ్డఅతుకు వేసివున్నది మగవాళ్ళు ఉన్నారను కున్నప్పుడు దోమతెర బట్ట వాల్చుకుంటారు. ఎవరూ లేనప్పుడు సాధారణంగా ఆ బట్టను కళ్ళమీదినుంచి తల పైకి లాక్కుంటారు. ఈ బురఖాలు అద్దెకు దొరుకుతాయి. చాలామంది బైటికి వెళ్ళేటప్పుడు అద్దెకు తీసుకుని వేసుకుంటారు. మహమ్మదీయులే కాకుండా హైదరాబాదులో ఇతర జాతులు కూడా కొందరు బురఖాలు తొడుక్కుంటారు. వాళ్ళిద్దరూ దోమ తెరబట్టను తలమీదికి వేసుకుని నడుస్తున్నారు.

రిక్షా చూడగానే "వస్తావా!" అన్నారు హిందీలో.

రిక్షాదిగి నరసన్న వాళ్ళవంక చూశాడు. కళ్ళుమాత్రం కనబడుతున్నాయి.

ఐదునిమిషాల బేరమయిన తరువాత శేష్ మహల్ సినిమాకు బయలుదేరింది రిక్షా. ఆరోజయినా భార్య వెంకటికి రెండు రుపాయలివ్వకపోతే కోపం తెచ్చుకుంటుంది . సుగుణమ్మ పిల్లలులేని పిడిమనిషి కనుక ఇచ్చినదానిలో కొంత మిగుల్చుకుంటుంది. కాని వెంకటికి పిల్లలతో ఆనాటికే చాలదు. "ఏం

Phone : Office ; 3293
Residence ; 4393

**Venkateswara Cycle Stores & Radio Home**

**Main Road, Opp. Masque, KAKINADA-533001**

PROP: VODURI VENKATA RAO

Dealers In : PAROS, NATIONAL PANASONIC & COMER Tape Recorders
And all varieties of Radios, Fans, cycles and spares
Specialists In : Servicing of Radios and Tape Recorders
of Bank with INDIAN BANK Kakinada.

బతుకులు?" అనుకుంటున్నాడు నరసన్న.–ఇద్దరి మధ్య– నలుగుతూ.

వెంకటికి జ్వరం క్రిందటిరోజు తగిలింది. నాలుగురూపాయలైనా ఇవ్వకపోతే రిక్షాతొక్కటం మానెయ్యమని అరిచింది. నిజంగా మానేస్తే ఇంకో బతుకు తిరనేది!

"రిక్షాకు పర్దావేయమన్నారు" లోపల కూర్చున్నా వాళ్లు.

పంజగుట్టలో ఉన్న శేష్‌మహల్‌కు పరుగెత్తుతోంది రిక్షాపరదా రెపరెపలాడుతూండగా.

లోపల కూర్చున వాళ్లు కిలకిలలూ, పకపకలూ నరసన్నకు వినబడుతునే ఉన్నాయి. సరసాలూ, సరదాలూ కిసుక్కున నవ్వులూ– అబ్బబ్బా అనటాలూ అతని చెవినబడినప్పుడల్లా సుగుణమ్మ జ్ఞాపకం వస్తున్నది. మీసాలచాటు నవ్వు నవ్వుకుంటున్నాడు.

రిక్షా చిన్నగతుకులో పడి కుదుపురాగానే లోపల కూర్చున్నవాళ్లు గొల్లుమన్నారు.

నరసన్నఉలిక్కిపడ్డాడు. ఆయిద్దరిలో ఒకరి గొంతు కాస్త కటువుగా– మగ గొంతులా ఉందేం? కొందరు ఆడవాళ్ళకు మగగొంతులు ఉంటాయోమో ననుకున్నాడు.

శేష్‌మహల్ టాకీసుదగ్గర ఇద్దరూదిగారు. బాడుగ ఇస్తూ"మమ్మల్ని మళ్ళీ ఇంటికి తీసుకు పోతావా?"అడిగారు ఒకరు.

ఆధ్వనికి రంగన్న తలెత్తి కళ్ళు మాత్రమే కనబడే తలవెపు చూశాడు. కళ్ళ వల్ల ఏంతెలుస్తుంది! ఆగొంతు? అచ్చం మగవాడి గొంతు

ఆరోజు రాత్రిఅన్నం తిన్నతరువాత కూడా రిక్షా అద్దెకు తీసుకుని శేష్ మహల్‌కు వెళ్ళాడు. వాళ్ళకోసం కాచుకుని కూర్చున్నాడు.

"ఏమోయ్ ! రిక్షా! వస్తావా?"

" బాబూ ! సవారీ ఉంది, ఇద్దరిని ఇక్కడికి చెప్పలే బజారునుంచి తీసుకు వచ్చాను. వాళ్ళను తీసుకు వెళ్ళాలి "

దీపపు వెలుగులోకి పసుపురంగుమీద ఎర్రని బటానీచుక్కలచీరె కట్టుకున్నఆమె , లైట్ ప్యాంటు గళ్ళబుష్‌షర్టు ఆయన వచ్చారు. "ఏవే కళోయ్ మమ్మల్ని తీసుకు వచ్చింది?" అడిగారు.

నరసన్న వాళ్ళిద్దరినీ బాగా పరకాయించి చూశాడు. కళ్ళను మాత్రమే చూడగలిగిన నరసన్న ముసుగులు తీసేసిన వాళ్ళనేం గుర్తుపట్టగలడు? ఆగొంతులు మాత్రం విన్నట్టే ఉన్నాయి.

# కళ - శాస్త్రం

★

కళ రంగస్థలం
శాస్త్రం గ్రీన్‌రూమ్....

కళకు శాస్త్రం బలం
శాస్త్రానికి సాఫల్యం కళ
కళ్లకి కనిపించేది కళ
తెరవెనక ఉండేది శాస్త్రం

శాస్త్రం పునాది
కళ అందాల మేడ

ఆనందమిచ్చేది కళ
పుష్టినొసగేది శాస్త్రం....

ప్రతిభలోంచి కళ పుట్టింది
కళలోంచి శాస్త్రం పుట్టింది

శాస్త్రం చేతిబెత్తం
కళ గులాబీపువ్వు

సమాధిలోంచి పుట్టేది కళ
చదివితే వచ్చేది శాస్త్రం

గుండె పండించేది కళ
మెదడు నిండించేది శాస్త్రం

డా॥ శంకరశ్రీరామారావు

రాత్రిరేటుకి అధికంగామాట్లాడుకుని ఎక్కించుకున్నాడు. నరసన్నకు సంతోషంగా ఉంది. జ్వరంగా ఉన్నవె కటిని డబ్బుతో కోపం పోగొట్ట వచ్చుకదా అని.

సాయంకాలపు వేళలోనూ రాత్రివేళలోనూ వాళ్ళిద్దరినీ అది మొదలుకొని తన రిక్షాలో సినిమాలకు తీసుకుపోతున్నాడు న్నరసన్న. వాళ్ళు తిరిగి వచ్చేవరకూ బీడీ కాల్చుకుంటూ రిక్షాలో పడుకుంటాడు.

రెండునెలలు సాగింది అవిధంగా. ఆతరువాత ఆమె ఒక్కతే బటానీచుక్కల చీరెను అడపా దడపా కట్టుకుని తను పనిచేసే స్కూలుకు నరసన్న రిక్షాలో వెళుతున్నది.

ఆగుడ్డముక్క మీదికి నరసన్నదృష్టి మళ్ళీ పడ్డది. ఆముక్క ఏచీరెలో భాగమో అతడి కంటికి మెరుపులా కొట్టింది. ఆచీరెకట్టుకుని నిండుగర్భంతో చిన్నపోయిన ముఖంతో ఇరవై రోజులనాడు తనరిక్షా ఎక్కింది. ఆదే ఆఖరు. మళ్ళీ ఆమె ముఖం కనబడలేదు. అతడి కళ్ళల్లో నీటిపొర తూలిఆడింది.

నరసన్న అక్కడ కూర్చుని ఉండగానే ఒక జీపులో ముగ్గురు స్త్రీలు వచ్చి గుంటలోకి తొంగి చూశారు.

"పసిపిల్లవాడిని ఇక్కడెక్కడో గుంటలో పారేశారని పోలీసులు చెప్పారు. ఇక్కడేనా?" అడిగింది ఒకావిడ నరసన్నను.

తలఊపాడు నరసన్న.

"తీసికువెళ్ళారా ?" అడిగింది మరొకామె.

అవునన్నట్టు తలతిప్పాడు నరసన్న.

చూట్టూ కలయజూసి "ఇదిగో- ఈ చీరె కట్టుకునే మన మెటర్నిటీ హోముకు వచ్చిందా అమ్మాయి. సంగతులన్నీ అడిగి తెలుసుకున్నాను. ఎంతోధైర్యం చెప్పాను. బిడ్డను ఇక్కడ విడిచిపెడితే ఎవరికయినా ఇస్తామని కూడా అన్నాను. లేదు వెళ్ళిపోతానన్నది ఎంతచెప్పినా. అయితే చెప్పి వెళ్ళమన్నాను. తెల్లవారి చూస్తే లేదు. ఒకరాత్రివేళ వెళ్ళిపోయి ఉంటుంది" అన్నది మూడవఆమె.

"ఇట్లాఉంది మనఅమ్మాయిల సంగతి!" బరువుగా నిట్టూర్చి బయలుదేరారు ముగ్గురూ.

నరసన్న కళ్ళలో అదే బురఖాలు కదలాడాయి. అద్దె ముసుగులో అమ్మాయిదేహాన్ని అద్దెకు తీసుకున్న మగగొంతు మళ్ళా కనిపిస్తే.... మీసం మీదచెయ్యి వేసుకున్నాడు రంగన్న.

కాని - కాని - ఆటోరిక్షాలో ఎక్కిన అతడు అతడు కాడు- ఆమె ఆమే. ఇంక తనకోపం ఎవరిమీద? అద్దె ముసుగులో దాగిన ముఖం మళ్ళీ కనపడుతుందా తనకు?

నరసన్న మెల్లగాలేచి కాళ్ళీడ్చుకుంటూ నల్లకుంట తారురోడ్డు మీదికి వచ్చాడు.




Grams: 'GOPAUTO' P. B. No. 76 Phones: 3231 3232 3233

**SRI GOPAL AUTO SERVICE**

**VALLABHAI STREET, KAKINADA**

Dealers For the famous McCormick International Tractors
For East Godavari, Vizag & Srikakulam Districts
Authorised Stockists for 'Addisons' Paints for
East Godavari District
Distributors of 'SRMT' for Their well known
Auto Parts for Telangana And Rayalaseema Regions
Stockists for Genuine Spares For 'TMB'
P-6, Leyland And All Kinds of Trucks
Specialists In All Kinds of Auto Repairs
With well Equipped Workshop

**BRANCHES**

1. 5-2-438, Risala Abdulla
Hyderabad, Phone: 45146

2. Harbour Approach
Road, Visakhapatnam
Phone: 5450